BHARATH SAMACHAR DIGITAL

2, డిసెంబర్ 2025, మంగళవారం భారత్ సమాచార్

విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాబాట



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు విద్యుత్ అధికారి స్పష్టం చేశారు.

మంగళవారం బొల్లారం పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పలు వీధుల్లో ఆయన పర్యటించారు. ఆయా కాలనీవాసులను విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు, వినియోగదారులకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ అందిస్తా మన్నారు. దీనికోసం విద్యుత్ శాఖ విన్నూతనంగా ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఏడీఈ ఏఈ సిబ్బంది పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar